ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 14 మార్చి 2024

# గాంధీ బొమ్మ ధ్వంసం

### అన్నారంలో తాగుబోతు హల్చల్



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామ ముఖ్య కూడలిలో ఉన్న గాంధీ బొమ్మ విగ్రహాన్ని పాత్లావత్ శంకర్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడు. చిత్తుగా మద్యం తాగిన మైకంలో గాంధీబొమ్మను ధ్వంసం చేసినట్టు స్థానికులు తెలిపారు.గతంలో కూడా ఇదే గాంధీ బొమ్మను మరో వ్యక్తి దహనం చేసిన సంఘటన విధితమే..

# ఓటుహక్కు అనేది వజ్రాయుధంతో సమానం

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి.

### బిఎంఎం డిగ్రీ కళాశాలలో ఓటు అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్

### నెహ్రూ యువకేంద్రం ద్వారా ఫెమినా మహిళా సేవ మండలి నిర్వాహకులు అలియా సుల్తానా అధ్వర్యంలో






ప్రజావినికిడి,(షాద్ నగర్):అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని షాద్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్ అన్నారు. బుధవారం నెహ్రూ యువకేంద్రం ద్వారా స్థానిక ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో షాద్ నగర్ %దీూవీ% డిగ్రీ కళాశాలలో "ఓటు అవగాహన సదస్సు కార్యక్రమం" నిర్వహించారు.ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా షాద్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ హాజరైన ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమానమని,దీనివల్ల ప్రజాస్వామ్యబద్దంగా ఓట్లు వేసి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు తప్పకుండా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పోగ్రామ్ ఆఫీసర్ నీరటి మచ్చేందర్ అలాగే అధ్యాపక బృందం,మనివర్ధన్ రెడ్డి, శ్రీకాంత్,మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బూర్గుల గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గ ఇన్చార్జి శ్రీను నాయక్

### హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతి



ప్రజావినికిడి,(షాద్ నగర్): బహుభాషావేత్త, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, రచయిత, న్యాయవాది. హైదరాబాదు రాష్ట్రానికి తొలి ఎన్నికైన ముఖ్యమంత్రి. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పనిచేసిన బూరుగుల రామకృష్ణారావు125. వ జయంతి ఫరూక్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఆ గ్రామస్తులు నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ, హైదరాబాదు రాష్ట్ర తొలి మరి తుది ముఖ్యమంత్రి అయిన బూరుల రామకృష్ణారావు గ్రామాన్ని మండలానికి కేంద్రం చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆయన స్థానిక ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోవాలన్నారు జాతీయ రహదారి కూత వేటు దూరంలో ఉన్న బూర్గుల గ్రామాన్ని అభివృద్ధి చెందాలంటే గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు బూరుగుల గ్రామం మండలం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయి కాబట్టి గ్రామాన్ని మండల కేంద్రం చేయుటకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాచారం హరికృష్ణ గౌడ్ రమేష్ రాజు రవి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన మోడీకి ధన్యవాదాలు

### రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించాలి..


### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు "నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి"





ప్రజావినికిడి,(హైదరాబాద్):
సెప్టెంబర్ 17 తెలంగాణా విమోచన దినోత్సవాన్ని గత రెండు సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ అలాగే నేడు విమోచన దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి శ్రీవర్ధన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.
దాదాపు 90 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం తర్వాత ఆగస్టు 15,1947 న భారతదేశానికి స్వాతంత్రం లభించి, భారతీయులందరూ సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణ చరిత్రలో చెరపలేని రక్తపు మరక రజాకార్ల దురాగతమని అన్నారు.తెలంగాణ మహిళలు,ప్రజలపై విచక్షణారాహిత్యంగా దాడులు జరిపారని, పేద ప్రజల సంపదను దోచుకుంటున్నారని అన్నారు.
నిజాం నిరంకుశంత్వ రజాకార్లు పాకిస్తాన్ ముస్లింలతో కలిసి తెలంగాణను మొత్తం ముస్లిం లుగా మార్చాలకున్న సందర్భంలో దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ,సర్దార్ వల్లభయ్ పటేల్ లాంటి ఎంతో మంది పోరాటయోధులు అమరులయ్యారని, వారి వల్లనే 1948 సెప్టెంబర్ 17 న నిజాంల నుండి తెలంగాణకు విమోచనం లభించిందని,ఆ పోరాట స్పూర్తియే తెలంగాణా ఏర్పాటుకు కారణమని అన్నారు.
తెలంగాణా విమోచన కమిటీ ఆధ్వర్యంలో 1998 నుండే ఈ పోరాటం కొంసాగిందని, గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాలలో ఎంతో మంది బిజెపి కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిన్నారని జైళ్లకు వెళ్లారని అన్నారు.డా:కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతీ పల్లె పల్లెకు అలాగే ఢిల్లీ వరకు విమోచన యాత్ర ను కొనసాగించడం జరిగిందని,గతంలో విమోచన కమిటీ చైర్మన్ గా పని చేయడం గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు.గత కెసిఆర్ ఓట్ల రాజకీయం కోసం ప్రభుత్వం చరిత్ర ను వక్రీకరించాయని, రజాకార్ల దురాగతాలను నేటి యువత కు తెలియకుండా చేశాయని అన్నారు.
భారత ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవం గా ప్రకటించడం అభినందనీయం అని,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.నేటి యువత చరిత్ర ను తెలుసుకోవాలని, అమరవీరులను స్మరించుకోవాలని అన్నారు.

# బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ..



ప్రజావినికిడి,(షాద్ నగర్):పాలమూరు బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణ ని ప్రకటించడం పట్ల హర్షం వెలిబుచ్చిన కక్కునూరు వెంకటేష్ గుప్తా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రంగారెడ్డి జిల్లా,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన షాద్ నగర్ నియోజకవర్గం నాయకులు.

# నాగోల్ డివిజన్ లో..పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా..

# జిఎస్ఐ దగ్గర వాకర్స్ సభ్యులతో సమీక్ష సమావేశం:ఈటెల రాజేంధర్..








ప్రజావినికిడి,(నాగోల్):
గురువారం రోజు నాగోల్ డివిజన్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంధర్ మార్నింగ్ కార్యక్రమం లో భాగంగా మహావీర్ హరీనా డీర్ పార్క్ నాగోల్ జిఎస్ఐ దగ్గర వాకర్స్ సభ్యులను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
ఒకప్పుడు నినదాలకే పరిమితమైన వాళ్ళమని నేడు భారతదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం ఏ దేశం కూడా చేయట్లేదని ప్రపంచ దేశాలు సైతం రెడ్ కార్పెట్లు వేసి మరి ప్రధాని నరేంద్ర మోడీ ని ఆహ్వానిస్తున్నారని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపిన దిశగా వారు అడుగులు వేస్తున్నారని ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లలో బిజెపి పార్టీని గెలిపించాలని కోరుతూ,రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద పీటవేస్తామనితెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి,ఓబీసి మోర్చా ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్,కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి,బీజేపీ నాయకులు,మహిళ నాయకులు,వాకార్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రుల కు కృతజ్ఞతలు తెలియజేసిన

### శ్రీ వాసవీమాత దర్శిని ఎడిటర్ వల్లంభొట్ల శ్రీనివాసరావు..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
గత 10 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఆర్యవైశ్య సేవా సంస్థల కార్యవర్గ సభ్యుల పోరాటాలు, పాదయాత్రలు అసెంబ్లీ ముట్టడి,ధర్నాలు, వివిధ జిల్లా కలెక్టర్లకు, మంత్రులకు,ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు లాంటి కార్యక్రమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ పేద ఆర్యవైశ్యుల ఆకాంక్షను గుర్తించి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వారి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడమే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో ఆర్యవైశ్య నాయకులు కలిసినప్పుడు వారికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.చెప్పిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మార్చి 12 న జరిగిన క్యాబినెట్ సమావేశంలో మిగిలిన అన్ని కులాల కార్పొరేషన్ తో పాటు, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే వారి సహచర మంత్రివర్గానికి శ్రీ వాసవీమాత దర్శిని మాసపత్రిక ఎడిటర్ వల్లంభొట్ల శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

